



# రోమన్ హాలిడే


గొల్లపూడి మారుతీరావు


అదృష్టమంటే అంత నమ్మకంలేదు నమశ్శివాయకి. కుతుబ్ మినార్ ఆఖరి అంతస్తులో అందమయిన అమ్మాయి కనిపించి తన బుజంమీద చెయ్యివేస్తుందనీ, తాజ్ మహల్ మలుపులో - ఆ చలువరాతి కట్టడం ముందు చల్లటి కళ్ళు తనని పలకరిస్తాయనీ, ఢిల్లీ నడిబొడ్డులోని బ్రహ్మాండమయిన హొటలు మారుమూలగదిలో ముఖమల్ పరుపు మీద

తనని కూర్చోపెట్టి గాజులు గలగల లాడే చేతులు తన చేత ఐస్‌క్రీం తినిపిస్తాయని – అత నెప్పుడూ ఊహించలేదు. (గుంటూరు దగ్గర కడవకుదురు కరణీకపు వారసత్వం, అమలాపురం లాకుల పక్క కొబ్బరి చెట్ల నీడల్లో కొబ్బరి నీళ్ళూ, బెజవాడ హొటల్లో వెచ్చటి పెసరట్టూ – ఇవే అతనికి జీవితంలో తీరని కోరికలు.)

అందమైన హఠాత్తుగా ఓడలాంటి కారులోంచి, మిఠాడలాంటి, వెన్నెల నీడలాంటి అందమయిన అమ్మాయి తొంగిచూసి చిరునవ్వు నవ్వినప్పుడు ఆ చిరునవ్వు తనకే ఉద్దేశింపబడిందే నని భావించలేక పోయాడు మరె వరా ఆ అదృష్టవంతు డనుకొంటూ పక్కలకి చూశాడు. తలెత్తకుండా వ్యాపారం సాగిస్తూన్న గోల్‌గప్పా వాలా, సైకిలుకి పంచరు వేయించు కొంటున్న పంజాబీ – డబ్బులుండీ ఆకలిలేక తింటున్న ఓ గొప్పింటి అబ్బాయిని చూస్తున్న ఆకలి ఉండీ డబ్బుల్లేని బీదింటిపిల్లా కనిపించారు.

వీళ్ళెవ్వరూ – అంత అందమయిన చిరునవ్వుకి అర్హులుకారని అతనికి తట్టాక అది తనకేనేమో నన్న పిచ్చి ఆశ కలిగింది నమశ్శివాయకి. నమశ్శివాయకి అదృష్టమంటే నమ్మకం లేదు. కాని ఆశ అంటేనూ, దాని గురించిన ఆలోచన అంటేనూ నమ్మకం ఉంది. అందుకు అయిదు సార్లు ఫిఫ్త్‌ఫారం పరీక్షపోయినా, పన్నెండుసార్లు ఉద్యోగం అప్లికేషన్లు వమ్మయినా పోరాటం సాగిస్తుండడమే సాక్ష్యం. అయితే ఫిఫ్త్‌ఫారం పరీక్షను సాధించాడు కాని, ఉద్యోగాన్నే యింకా సాధించ లేక పోతున్నాడు నమశ్శివాయ. సాధిస్తే ఉద్యోగాన్వేషణకి యిలా ఢిల్లీ రాగలిగేవాడు కాదు. ఇంత అందమయిన [illegible]ని సంపాదించుకోగలిగేవాడూ కాదు. అది వేరే విషయం.

తను ఈ ఆలోచనల్లో సతమతమవుతూండగా ఈసారి పిలుపు వినిపించింది. "హే! యూ" — ఆమె ఇంగ్లీషులో పిలుస్తోందని సరిపెట్టుకొన్నాడు నమశ్శివాయ.

నమశ్శివాయ కురూపి ఏమీ కాడు. మాటకివస్తే అందగాడు కూడాను. పంజాబీ అమ్మాయిలతో పోటీపడే నల్లటి బారుమీసాలూ, అంతటి భుజస్కంధాలూ, పదబోసిన కాఫీలాంటి చామనచాయ శరీరం – నిలువెత్తు నిటారు విగ్రహం అతనిది. ఉద్యోగం అప్లికేషన్లకి ఖర్చుపెట్టగా మిగిలిన డబ్బుతో బట్టల్ని చలవ చేయించుకొని, చలవజోడు పెట్టుకొని చల్లగా కనిపించడం అతని హాబీ.

అందమయిన అమ్మాయి చిరునవ్వు లాగే, అర్హతగల ఉద్యోగం కూడా ఈ జీవితంలో అపురూపమయినదని నమ్మి ఉన్నంతలో పైలా పచ్చీసుగా గడిపెయ్యాలని ఒక సిద్ధాంతాన్ని సిద్ధం చేసుకొన్నవాడు నమశ్శివాయ. వాళ్ళ నాన్న పోవడం వాళ్ళ చిన్నాన్నకు లాభిస్తే, చిన్నాన్న తనమీద శ్రద్ధతీసుకోక

పోడం, అడిగినప్పుడు పాతికో పరకో పడెయ్యడం నమశ్శివాయకు లాభించింది. అందుకని ఈ నిరుద్యోగమే ఉద్యోగంగా బ్రతుకుతున్న అదృష్టవంతుడు నమశ్శివాయ. ఇప్పుడిలా ఉద్యోగం వెదికే మిషతో ఢిల్లీ వచ్చి ఓదూరపు బంధువింట్లో మకాంవేశాడు. కాని తెచ్చినడబ్బు మొదటి పదిరోజుల్లోనే అయిపోయేసరికి, చిన్నాన్నకి ఉత్తరం రాసి - అది వచ్చేవరకూ విహారయాత్ర సాగించాడు. ఈసంధికాలంలో ఒక సాయంకాలం అనుకోకుండా ఈ విధంగా అదృష్టం తలుపు తట్టింది.

నమశ్శివాయకి ఇంగ్లీషు రాదు. అయితే కాస్తకాస్త సినిమా హిందీ వచ్చును ఆమెకీ రాకపోతుందా అనే ఆశతో ధైర్యంచేసి రోడ్డుకి అడ్డంగా నడిచి కారు ముందుకివచ్చి నిలబడ్డాడు ఆమెను అంతదగ్గరగా చూస్తూనే క్లోరోఫారమ్ యిచ్చిన వాడిలాగ రిచ్చవడిపోయాడు.

పాలమీగడలాగ రుచిగా, శుచిగా కనిపించింది ఆమెశరీరం. స్వచ్ఛంగా పారే సెలయేటి కింద కనిపించే గవ్వల్లాగ అందంగా నిండుగా మెరుస్తున్నాయి పళ్ళు. ఇహ ఆ కళ్ళు చిన్నప్పట్నుంచీ తనకు తెలిసినట్టూ స్నేహాన్ని, చనువునీ గుర్తు చేస్తున్నాయి. ఆమె బుజాలు మగ్గిన దోసపళ్ళలాగ మిసమిస లాడుతున్నాయి. బ్లౌజు బ్రేసరీకన్న కాస్త పెద్దదిగా, జాకెట్టుకన్న కాస్త చిన్నదిగా వుంది. 20వ శతాబ్దపు సంస్కారం ఆమె చేతులమీదనుంచి బుజాలవరకూ వచ్చి ఆగిపోయింది. ఆకుపచ్చటి సెల్వార్ కమీజు వేసుకొంది. ఉదయపు ఆకాశం మీద విచ్చిన పల్చటి మేఘంలాటి నీలి రంగు చున్నీ-గిడసబారిన గడ్డిపువ్వు లాగ వుంది. ఆమె, ఆమె వొళ్ళో తీరికలేని ఉద్యోగం చేస్తున్నట్టు వికవికలాడిపోతున్న చిన్న బొచ్చుకుక్క. ఒక్కక్షణం ఆకుక్కగా ఆమె వొళ్ళో బ్రతికే అదృష్టానికి, తన జీవితాన్నంతా పణంగా పెట్టవచ్చననుకొన్నాడు నమశ్శివాయ - ఆలోచనకు అవకాశం దొరికిన అరక్షణంలో. ఆతర్వాత ఆమె చిరునవ్వు మళ్ళీ అతడిని ఉక్కిరిబిక్కిరి చేసింది.

దగ్గరికి వచ్చాక డ్రైవరుపక్కనే మరొక వ్యక్తికూడా కనిపించింది నమశ్శివాయకి. ఆశ్చర్యంగా తనవేపే పరికిస్తోంది. సిగ్గుపడకుండా, అశ్రద్ధ చెయ్యకుండా చేతికందిన దాన్ని అనుభవించే తీరిక ఆ కళ్ళలో కనిపించింది. వాటిని చూసి భయపడి కళ్ళు తప్పించుకొని మళ్ళీ వెనకసీట్లో వ్యక్తివేపు తిరిగాడు.

అతణ్ణి దగ్గరికి రానిచ్చి ఆమె కారులోనే జరిగి తలుపుతెరచి, అతనికి చోటు చేసింది. నమశ్శివాయకి వాళ్ళు మాట్లాడే భాష తెలీదు కాని వాళ్ళ కళ్ళు మాట్లాడేభాష తెలుసు. కారులోపలికి జరిగి కూచున్నాడు. ఆ కారులో కుషన్ అతన్ని కిందకి లాగేస్తోంది. డ్రైవరుకి ఏదో చెప్పింది ఆమె. ఒక్కసారి

కొండచిలువలాగ మెల్లిగా కదిలింది కారు. అతని భయంచూసి ఆమెకి జాలి కలిగినట్టుంది. మెల్లిగా బుజం మీద చెయ్యివేసి వెనక్కి తోసింది. ఆమె చెయ్యి తగిలినచోట ఏదో ఖరీదయిన లవండరువాసన చుట్టేస్తోంది.

సినిమాలో హీరో, హీరోయిన్‌లు హఠాత్తుగా కలలో పాట పాడుకోవడానికి వెలిపోతున్న వాతావరణం తోచింది నమశ్శివాయకి. కాని అది కల అనడానికి వీలు లేదు. అందుకు సాక్ష్యం – ఆమె మెత్తటి బుజం తనకి తగులుతోంది. కారు బయట ఇండియాగేటు, దూరాన రాష్ట్రపతి భవన్ నల్లటి శిఖరం, పటేల్‌రోడ్డూ – అన్నీ తెలుస్తున్నాయి.

నమశ్శివాయకు లభించిన ఇంత అద్భుతమయిన అవకాశానికి ఈర్ష్య పడుతున్నట్టు సాయంకాలం ముఖం నల్లబుచ్చుకుంది.

సీటువెనక ఆమె చెయ్యి పాకుతోందని తోచింది నమశ్శివాయకి –

'నాపేరు మీనూ' అంది ఆమె. కంఠం మెత్తగా, రెండు తలగడల కిందనుంచి బయటికి వస్తున్న ఊపిరి లాగ వుంది. ఊపిరికికూడా సెంటు పూసినట్టుంది. ఆమెవేపు తిరిగితే మంచిగంధం ఊపిరి తగులుతోంది. ఆమెవొళ్ళో బొచ్చుకుక్క ఆశ్చర్య పోయిన నమశ్శివాయనుచూస్తోంది. తనపేరూ కూడబలుక్కొని వచ్చీరాని హిందీలో చెప్పాడు.

నమశ్శివాయ మళ్ళీ ఆలోచనలో పడ్డాడు. ఆమె ఏదో చెప్పరాని కష్టాల్లో పడ్డ దేవకన్య అనీ, వాటి నుంచి విముక్తిని ప్రసాదించే గంధర్వుడికోసం వెదుకుతూ తనకారు తీసుకొని కానాట్ సర్కసుకి వచ్చి ఉంటుందనీ తననే ఆ గంధర్వుడిగా

---

కాంతమ్మ గారబ్బాయి పావలా మింగేశాడు. అయ్యో అయ్యో పిల్లాడేమయి పోతాడో పావలా అరిగిపోతుందో ఏమిటో అని కాంతమ్మ గుండెలు బాదుకుంటూ ఊరికే అరవసాగింది.

అరుపులు విని రోడ్డుమీన వెళ్ళిపోయే ఒక పెద్ద మనిషి లోపలికొచ్చేడు. జరిగిందంతావిని కుర్రాడి వీపుమీద రెండు గుద్దులూ, కడుపుమీద రెండు పోట్లూ తగల్నిచ్చి, గొంతుమీద కితకితలు పెట్టి, ఎలాగో పావలా కక్కించేడు.

'డాక్టరుగారూ. మీ మేలు మరచిపోను' అన్నది కాంతమ్మ.

'నేను డాక్టర్ని కాదు; ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్ని!'

భ్రమించి దీంట్లో ఎక్కించుకొన్న దనీ, ఏ క్షణాన్నయినా తను గంధర్వుడుకాడనీ, అమలాపురంతాలూకా నమశ్శివాయ అనీ గ్రహించిన పక్షంలో తలుపు తెరిచి బయటికి తోసేస్తుందని అనుకొన్నాడు. ఆ సంఘటనకి సిద్ధపడుతున్నాడు కూడాను.

కారు మనుషులమధ్యనుంచి పాకి పోతోంది - పుట్టమరిచిపోయిన బద్ధకపు పాములాగ. డ్రైవరు తన కారులో జరిగే అపూర్వ మానసిక సంఘర్షణతో ప్రమేయం లేనట్టు నడుపుకు పోతున్నాడు - స్థిత ప్రజ్ఞుడిలాగ.

ఇరవయ్యో శతాబ్దపు నాజూకు తనంలో దూకుడే గాని, శక్తి లేదేమో మరి. ఆమె నీరసంగా వెనక్కి వాలినట్టు కనిపించింది. ధైర్యంచేసి పక్కకి తిరిగి ఆమెను చూశాడు. అతను చూడడాన్ని ఎదురుగ్గా అద్దంలో గమనిస్తున్నట్టుంది - ఉద్యోగిని క్షమించిన అధికారిలాగ కళ్ళ చివరనుంచి నవ్వింది. నమశ్శివాయ సిగ్గుపడిపోయాడు.

ఆమె పెదాలు సగం కొరికిన జామిపళ్ళలాగ ఎర్రగా వున్నాయి. బుజాలమీదనుంచి జారిన వల్లెవాటు రెండు శిఖరాల్ని తప్పించుకొని మధ్యనుంచీ పారుతున్న సెలయేటిలాగ వక్షోజాలమధ్య ఒదిగిపోయింది. గుండె ఎగిరిపడుతూండడం చూసి ఆమెకూడా తనలాగే వణుకుతోందేమో అనుకొన్నాడు.

డ్రైవరు పక్కన కూర్చున్న అమ్మాయికి ఈ దృష్టేలేదు. సఫర్ జంగ్ ఎయిర్‌పోర్టులో ఎగిరే విమానాల్ని చూస్తోంది. తెగిపోయిన కోర్కెల్లాగ మీదనుంచి రెండు పక్కలనుంచీ రెండు విమానాలు రన్‌వేమీద పడ్డాయి. కారు నమ్మకమయిన జీవితంలాగ సూటిగా పోతోంది రానురాను రోడ్డుమీద మనుషులు తగ్గిపోయారు.

ఆమెని తదేకంగా చూడడం అలవాటు చేసుకున్నాడు నమశ్శివాయ. కాలరు సవరించుకోవడానికి చెయ్యి వెనక్కి పోనిస్తే అక్కడ మరోచెయ్యి తగిలింది. ఆ చేతివేళ్లు తన చేతిని పలకరిస్తున్నాయి. 'ఇంకా ఆశ్చర్యమేం?' అన్నట్టు చేతిని గుప్పెట్లో పెట్టాయి. మీనూ ఇటు తిరిగి నవ్వేసింది.

'ఇప్పటి కర్థమయిందా!' అన్నట్టుంది ఆ నవ్వు.

'ఇప్పటికయినా అర్థమయింది కదా!' అన్నట్టు భయం భయంగా నవ్వాడు నమశ్శివాయ.

కారు ఎయిర్‌పోర్టు క్వార్టర్సు దాటి నడుస్తోంది. దాటాక పెద్ద బంగళాలు-ముందు పూలమొక్కలు —రోడ్డు పక్కన పువ్వుల గుబుర్లే కనిపిస్తున్నాయి. లోపల-వాటిమధ్య ఎక్కడో గోడలు, రాతికట్టడం స్ఫురిస్తోంది. మనుషులు తక్కువే. చీకటి పడిందేమో—లైట్లు వెలుగుతున్నాయి ఒక్కటొక్కటే. ఒంటరి జీవితంలో అందమయిన జ్ఞాపకాల్లాగ మెరుస్తున్నాయి దీపాలు.

"చలేస్తోందా?" అంది మీనూ.

హఠాత్తుగా చలినిమించి వణకడం ప్రారంభించింది.

ముందున్న అమ్మాయి రెండు శాలువల్నీ వెనక్కి విసిరింది – ఇటు తిరక్కుండానే. ఎర్రటి శాలువ యిద్దరికీ కప్పినట్టు పడింది. కిలకిలమని నవ్వింది మీనూ. నమశ్శివాయ తప్పించుకోవడానికి చేసే ప్రయత్నంలో ఆమె చెంపలు నుదుటికి రాసుకొన్నాయి. ఆమె త్తదనంలో మూర్ఛ వస్తుం దనిపించింది నమశ్శివాయకి. శాలువ కిందనుంచే అతనికోసం ఆమె చెయ్యి వెదుకుతున్నట్టుంది–తన జుత్తు ఆమె చేతికి అందింది. వేలిచుట్టూ ఉంగరంలా మెలితిప్పి దగ్గరకు లాగింది. ఆమె నుదురు తన ముక్కుకి కొట్టుకుంది. స్వేచ్ఛగా వేలాడుతున్న ఆమెజుత్తు అతని ముఖానికి పెనవేసుకుంది.

అంతే. ఆలోచించే వ్యవధిలేదు. అంతలో శాలువ లాక్కుంది మీనూ. తలెత్తితే కారు పెద్ద బంగళాముందు ఆగివుంది కారులోంచి తలెత్తిచూసేందుకువీలుచాలులేదు నమశ్శివాయకి–చాలా పెద్ద బంగళా. ఎవరో ఆఫీసరుది లాగుంది. కారు ఆగీ ఆగడంతోనే కుక్క బయటికి గెంతేసింది. గుర్ఖా దానివెనక పరుగులు తీస్తున్నాడు. డ్రైవరు ఏదో పనివున్నట్లు చెట్ల గుబుర్ల వెనక్కి వెళ్ళిపోయాడు ఇద్దర్నీ సీటుమీద గడ్డం ఆనించి వింతగా చూస్తోంది ముందుసీట్లో అమ్మాయి—

తత్తరపాటుని కప్పిపుచ్చుకోవడానికి "నీ పేరేమిటి?" అన్నాడు నమశ్శివాయ. ఇతనికి సమాధానం చెప్పాలావద్దాఅని క్షణం ఆలోచించినట్టుంది – "నీలూ" అంది చివరికి. ఇప్పుడామెను జాగ్రత్తగా గమనించాడు నమశ్శివాయ మీనూకంటె వయస్సులో కాస్త చిన్నదిగా కనిపిస్తోంది. కాని ఆమె కంటె చాలా బలమయినది. పోతపోసినట్టున్న రూపురేఖలు రెండు జడలు వేసుకుంది. యౌవనానికి తొలిమెట్టులో ఉన్నట్టు కళ్ళూ, చెక్కిళ్లూ సాక్ష్యం చెప్తున్నాయి. తన రహస్యమేదో తెలిసిన దానిలాగ తనని చూసి చిరునవ్వు దాచుకుందుకి ప్రయత్నిస్తోంది.

ఎప్పుడు దిగిందో మీనూ, కారు తలుపుతీసి "రా"అంటోంది. దిగాడు. పక్క స్తంభానికి చుట్టుకున్న బోగైన్ విలామధ్య యిత్తడి అక్షరాలమీద ఎవరిపేరో కనిపిస్తోంది. పైలట్ ఆఫీసర్—అని యింకా ఏదో చదివేలోపల స్తంభందాటి లోపలికి వచ్చేశారు.

ముందు హాలునిండా సోఫాలూ, కుర్చీలూ, స్టాండు లైట్లూ కనిపించాయి.

హాంకాంగ్, కయిరో, స్వీడన్ పేర్లున్న యాష్ట్రేలూ–అదేదో వింత ప్రపంచంలాగ కనిపించింది. దీపాలు కనిపించకుండా పచ్చటి వెన్నెల లాగ పసుపుపచ్చ వెలుగు గదిలో వ్యాపించింది. హాలుమధ్య నిలబడ్డ

ఆమె పచ్చటి రూపాన్ని చూస్తుంటే అతనికి కళ్లు తిరిగాయి.

ఇంతవరకూ ఒక అనుమానం పోలేదు నమశ్శివాయకి. తనని తనను కొనె తీసుకువస్తున్నారా అని. "నన్ను మీరు ఢిల్లీ పాదుషా వంశంలో ఆఖరు సుల్తాను మనవణ్ని అనుకున్నారేమో-నేను కోనసీమకి చెందిన నిరుద్యోగి నమశ్శివాయని" అని ఎలుగెత్తి అరుద్దామనుకున్నాడు.

కాని అక్కడ చుట్టుసుకొన్న అందమయిన నిశ్శబ్దాన్ని భంగం చెయ్యాలనిపించలేదు. అంతటి అందమయిన కళ్ళలో ఆశర్యాన్ని చొప్పించాలనిపించలేదు. ఆ కలని అంతత్వరగా విప్పేయాలనిపించలేదు. నమశ్శివాయకి ఉద్యోగం లేకపోవచ్చు. కాని అందంవుంది. ప్రస్తుతం డబ్బు లేకపోవచ్చు. కాని ధైర్యం వుంది. ధైర్యవంతులకే యిలాంటి అవకాశాలు వస్తాయని-యిలా దేవకలు కరిస్తారని తెలుగు సినిమాల్లో ఎన్. టి. రామారావుని చూసి తెలుసుకున్నాడు. కాని ఆశ్చర్యమేమిటంటే ఈమె తెలుగు హీరోయిన్లందరికంటె అందంగావుంది.

"ఏం అలాగ నిలబడిపోయావు?" అని ఆమె భుజంమీద చెయ్యి వేస్తే—

"ముఝె ప్యాస్ లగీ" అన్నాడు.

ఆమె ఫక్కున నవ్వింది-"అందుకేనా నిన్ను ఇక్కడికి తీసుకు వచ్చాను" అన్నట్టు. నవ్వుని భాష లోకి అనువాదం చేసుకోవడం తెలీని నమశ్శివాయ ఆమెనుచూసి తెల్లబోయి చూశాడు. ఆమె అతని బుజంచుట్టూ చెయ్యివేసి-హ్యంతీసుకుంటున్న హైఫాయిడ్ రోగిని నడిపించినట్టు లోపలికి నడిపించింది. తన్మయతలో మూర్ఛపోయిన నమశ్శివాయ ఆమె చెప్పినట్టు నడిచాడు.

కొన్ని క్షణాల తర్వాత తనో అపూర్వ తల్పంమీద ఉన్నట్టు గుర్తుపట్టాడు. చుట్టూ పల్చటి తెరవుంది. గదంతా వెదికేలోపల మీనూ ప్రత్యక్షమయింది రెండుగ్లాసులతో-గ్లాసు అందించింది. వగరుగా ఉంది ఆ పానీయం.

"నీకే రంగంటే యిష్టం" అంది మీనూ అతని పక్కనే కూచుంటూ. ఏమీతోచక గ్లాసువేపు చూశాడు. పల్చటి వెలుగులో గులాబిరంగు పానియం కదిలింది.

"గులాబీ రంగు" అన్నాడు వెంటనే.

గ్లాసు తీసుకు లేచింది. ఏం చేసిందో ఏమో, చూస్తుండగానే దీపాలు గులాబీరంగుగా మారిపోయాయి-మంచంమీదవున్న దుప్పటి తీసేసి గులాబిరంగు దుప్పటి తెచ్చి పరిచింది మంలో పావుగంటలో గుప్పెడు గులాబి పువ్వులు తెచ్చి మంచంమీద చల్లింది పూజచేసినట్టు. తెల్లబోయి చూస్తున్న అతణ్ని ఒక్క క్షణం ఆగమనిచెప్పి లోపలికి వెళ్ళింది. క్షణంలో గులాబిరంగు నైట్ గౌనులో వచ్చింది. "రంగే కాదు. వాసనకూడా అదే-చూడు"

అని చేతిలోవున్న సీసా అతనిమీద, మంచంమీదా తనమీదా కుమ్మ రించుకొంది. మరోక్షణంలో రోజ్ లవండరు బరువైన వాసనలు తియ్యటి అనుభవాల్లాగ వాళ్ళిద్దర్నీ పెనవేసు కున్నాయి.

అతి సమీపంలోఉన్న ఆమెను చూస్తుంటే నమశ్శివాయకి చెమటు పట్టింది. అలవోకగా తలగడని అడ్డంగాతిప్పి దాని మీద వాలి పోయింది. ఆ కొద్ది వ్యవధిలోనే షాంపూ స్నానం చేసినట్టుంది. జుత్తు తడిగా ఒదులుగా బుజాన్ని తగి లింది. నేల మీద పడిపోయిన బంగారు విగ్రహాన్ని తీసుకోవడం తెలీక సిగ్గుతో చూస్తున్న పసివాడి లాగ కనిపించాడు నమశ్శివాయ.

"ఏం చూస్తావు ? — ఈ గౌను తీసేదా?" అంటోంది.


వద్దు అన్నాడో లేక కావా లన్నాడో తెలీదుగాని—గౌను వదు లవడం గమనించాడు. ఎర్రటి బుజాలు గుర్తు తెలుస్తున్నాయి. లోపల బట్టలేమీ లేవని క్షణంలో అతనికి అర్థమయింది.అతని బుజాన్ని కౌగలించుకొంది. బుజాన్ని వదల కుండానే అతని షర్టు గుండీలు విప్పు తోంది. అతనింకా స్తబ్ధుగావుండటం చూసి కృత్రిమ కోపంతో "సహాయం చెయ్యి, వీరుడివి" అంది. షర్టు వదు లయింది—వెచ్చటి ఆమె శరీరం వీపుని కాలుస్తోంది. బరువయిన వక్షోజాలు శరీరాన్ని కోస్తున్నాయి. బుజంమీద నిలచిన పెదవులు, మెల్లగా మెడమీంచిపాకి చెక్కి ళ్ళనీ, జుత్తునీ, నుదిటినీ, ముక్కునీ ఎదుర్కొని ఆఖరికి పెదిమల దగ్గరికి చేరాయి ఆమె నడుం ఆధారంగా ఒకసారి ఉంగరంలాగ తిరిగి అతని వొళ్లో వాలింది. ఆ సౌందర్యం పలకరింతకి మనస్సు వశంతప్పింది నమ శ్శివాయకి.

ఆ సంతోషానికి తానూ చాలా కాలంనుంచి ఎదురు చూస్తున్నట్టు ఆ బుజాలు, ఆ పెదవులు తనని ఎంతకాలంనుంచో తెలిసినట్టూ నిల కడగా, స్థిమితంగా ఆమెను చేతు ల్లోకి లాక్కుని కౌగలించుకున్నాడు. ఆ కౌగలింతకు మనస్ఫూర్తిగా లొంగిపోయినట్టూ అతని చుట్టూ చేతులు పెనవేసింది మీనూ-అతని జుత్తు చెరిపేసింది.

"సిగ్గా" అంది చిలిపిగా వీపు కొరుకుతూ.

రెండు తలగడల మధ్య సెల యేరులాగ జారిపోయిఅతన్నిమీదకి లాక్కొంది. గౌనుని బలవంతంగా పక్కలకి తోసేసింది. అది చిరుగు తోందనే ధ్యాసలేకుండా. అతనికి ఏమీ తోచలేదు తోచే వ్యవధి లేకుండాఅతనిముఖం ఆమెగుండెల్లో ఒదిగి పోయింది.

"లైటుంటే నీకిష్టమా?ఆర్పేదా?" అని చెవిలో రహస్యం చెప్పినట్టు అడిగింది. కాని సమాధానం మాట దేవుడెరుగు - ఆ వాక్యం పూర్తి కాకుండానే ఆ మాటల్ని ఆమె పెదాల దగ్గరే కొరికేశాడు నమ




శ్శివాయ. ఆ తర్వాత ఆమె పెదాలకి మాట్లాడే తీరికే లేదు!—

* * *

నాలుగో ఝామున నిద్దర తెరల లోంచి రోజా వాసనల గుబాళింపు మధ్యనుంచి – మెల్లగా కళ్ళువిప్పకుండానే చెయ్యి మీనూ చుట్టూ వెయ్యబోతే తలగడలే తగిలాయి కాని – మైత్రని శరీరం తగలలేదు నమశ్శివాయకి. కళ్లువిప్పాడు. ఇంకా అదే ప్రపంచం. కాని మీనూ లేదు. బద్ధకంగా వొళ్ళు విరుచుకొని లేచి కూచున్నాడు. కాళ్ళకి ఏదో తగిలింది. చూశాడు. చిరిగి పోయిన నైట్ గౌన్. ఆమె బ్రేసరీ తెర కొమ్మకితగిలివేలాడుతోంది. మంచం మీద నాలుగు తలగడలూ కుప్ప వోసిన బస్తాల్లాగ అస్తవ్యస్తంగా వున్నాయి. వెచ్చటి గులాబిరంగు దుప్పటి వదిలిపోలేని జ్ఞాపకంలాగ నడుముని కరుచుకొంది. వాచీ చూస్తే నాలుగయింది. లేచి బాత్‌రూం తలుపు తెరిచి నీళ్ళు ముఖంమీద జల్లుకొన్నాడు. అద్దం ముందున్న మైత్రని పౌడరు ముఖానికి రాసుకున్నాడు. గది గుమ్మం దాటుతోంటే ఎవరివో మాటలు అస్పష్టంగా తెలిశాయి.

"ఉదయం ప్లేన్ ... సాబ్ ... కారు రెడీ ... ... జరూర్ —" మగగొంతు నౌకరుదిలాగ వుంది. లేక డ్రైవరుదో; బోధపడడం లేదు. మత్తుగా ఉన్న ఆడగొంతు, "అలాగే కానీ" అంటున్నట్టుంది. అది

మీనూదా ?— ఏమో!—యింకా చెవులు గుర్తు పట్టలేక పోతున్నాయి. తియ్యటి అనుభవం నుంచి తేరుకో డానికి జ్ఞానేంద్రియాలు తిరస్కరిస్తు న్నాయి. మత్తుగా తలుపు తెరిచి బయటికి అడుగు పెట్టాడు. అంతే ఆ క్షణం కోసమే ఎదురు చూస్తు న్నట్టు ఓ బలమయిన చెయ్యి అతని బుజంమీద పడింది. వెనక్కిచూసి ఆలోచించే లోగా — మాట్లాడే లోగా చెయ్యి తనని తీసుకు పోతోంది. ఆ చేతిలో అధికారం లేదు, క్రౌర్యం లేదు — కాని కర్త వ్యం, కార్యదీక్ష వున్నాయి. మరో క్షణంలో కారులో ఉన్నాడు నమ శ్శివాయ. డ్రైవరు కారు స్టార్టు చేశాడు. నిద్దరలేచిన కొండచిలవ నిర్దయగా కదిలింది. ఇంకా మత్తు గానే వుంది నమశ్శివాయకి. కారు సీటులోనే వెనక్కి ఒరిగాడు—

తెలివొచ్చే సరికి కనాట్ సర్కస్‌లో తన పాత జీవితం దగ్గర కారాగింది. తలుపుతెరిచి— 'ఉఁ' అన్నాడు డ్రైవరు. ఆ కంఠంలో శ్రద్ధ లేదు, సినిమా అయిపోయాకకూడా యింకా సీట్లోకునికిపాట్లుపడుతున్న ప్రేక్షకుడికి గేటువాడి బెదిరింపు లాగవుంది ఆ కంఠం. దిగి ఏదో అన బోయాడు. దిగడానికే ఎదురు చూస్తున్నట్టు తలుపుబాది —కారుని కదిలించాడు ఆ డ్రైవరు. అనూహ్య మయిన జ్ఞాపకంలాగమరోక్షణంలో కారు దృష్టి నుంచి చెరిగి పోయింది.

బట్టల్ని రోజ్ లవండరు వాసన మాత్రం పట్టుకు వేలాడుతోంది.

గోల్ గొప్పావాలా వ్యాపారం చేసిన బండీ కింద తలుపులు తెరచి దానిలోపల కళ్ళుమూసుకు పడు కొన్నాడు. కార్లు ఒక్కటొక్కటీ కదులుతున్నాయి. ఢిల్లీ మహానగ రం అప్పుడేబద్ధకంగా నిద్రలేస్తోంది. గులాబీరంగు దుప్పట్లో చలి మరిచి పోయిన శరీరం హఠాత్తుగా చలికి అలవాటు పడలేక ఎదురు తిరుగు తోంది. ఆకలివేసిందినమశ్శివాయకి. జేబులో చెయ్యిపెడితేక్రితం సాయం కాలం మరిచిపోయిన అర్వై పైసలు తగిలాయి. ఇరవైపైసలకి టీ త్రాగితే మిగతా పైసలతో బస్సులో ఇల్లు చేరవచ్చునని కూడబలుక్కొని — టీ దుకాణాన్ని వెదుక్కుంటూ నడి చాడు నమశ్శివాయ.

* * *

ఇంతే కథ—

ఇంతకన్నా ఏం రాయడానికీ నా కిష్టంలేదు. ఎంచాతనంటే దీనికి కాళ్ళూ చేతులూ కల్పిస్తే కథ కాకుండా పోతుందేమోనని నా భయం.

అందుకని —

---

ఆ ముందురోజు సాయంకాలం మీనూ, నీలూ అనే స్నేహితురాళ్ళి ద్దరూ ఓడలాంటి కారులో కబుర్లు చెప్పుకుంటూ వీధిలోకి వచ్చారనీ,

'ఆడదాని అందానికి తలవంచడం ఎలాంటి మగవాడిలో నయినా కనిపించే బలహీనత' అని మీనూ అంటే—

'అలా తలవొంచినట్లు కనిపించడమే అతని బలం కూడాను' అని నీలూ అన్నప్పుడు - మాటా మాటా పెరిగిందనీ —

ఇరవయ్యో శతాబ్దపు నగరపు సంస్కారంలో పీకలోతు మునిగిన అమ్మాయి మాట దక్కించుకోవాలనే పైశాచికమైన స్వాభిమానం తిరగబడినప్పుడు జరిగిన కార్యక్రమమే ఆ సాయంకాలపు సంఘటన అనీ నేను చెప్పదలచుకోలేదు.

అంతేకాదు —

మర్నాడు యింకా అసక్తి, అకలీ తీరక నమశ్శివాయ దారి వెతుక్కుంటూ ఎంతో శ్రమపడి ఆ యింటికి వెళ్ళినప్పుడు గేటుదగ్గర గూర్ఖా అతి క్రూరంగా, తనకి అర్థం కాని భాషలో అవతలకి పొమ్మన్నాడని, ఇదంతా నాటకంలాగ చూస్తూ ఓడలాంటి కారునీడలో బీడీ కాల్చుకుంటూ డ్రైవరు కూర్చున్నాడనీ, ఆ పోర్టికోలోనే తుపాకిని పాలిష్ చేస్తూ పచార్లుచేస్తున్న బారుమీసాల వ్యక్తిని ఆశ్చర్యంగా చూస్తూ నమశ్శివాయ వెనక్కి తిరిగి వచ్చాడనీ నేను అస్సలు చెప్పను.

□□□

---

ఒక బ్రిటిష్‌వాడు ఒకసారి రుమాలు పోగొట్టుకున్నాడు. దాన్ని పోగొట్టుకున్నందుకు తన్నుతాను నిందించుకొని, ఈ అజాగ్రత్తకు శిక్షగా, ఐదురోజులు గడ్డం చేసుకోడం మానేసి, ఆదాచేసిన సొమ్ముతో మళ్ళీ ఒక రుమాలు కొన్నాడు.

అతడు ఇండియాకు రావడం తటస్థించింది. వచ్చిన రోజునే అతనికి ఒక సర్దార్జీ కనబడ్డాడు. అతన్ని నిలవేసి, 'చెప్పండి; మీది టేబిల్ క్లాతో, దుప్పటీయో పోయింది కదూ?' అన్నాడు బ్రిటిషు వాడు.